క్లుప్తంగా

టీబీపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

పెద్దపల్లిరూరల్: టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని సూపర్‌వైజర్ తిరుపతి, క్షయ నివారణ అధికారి డాక్టర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం మూలసాలలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నిక్షయ్‌శిబిర్ 100 రోజుల పథకంలో భాగంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వ్యాధి నిర్ధారణ అయినవారికి ప్రభుత్వం ఆరునెలల పాటు ఉచితంగా మందులు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ స్వాతి, హెచ్‌ఈవో సాంబయ్య, ఏఎన్‌ఎం శంకరమ్మ, ఆశావర్కర్లు పద్మ తదితరులున్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న కోరుకంటి చందర్

గోదావరిఖని: నియోజకవర్గంలోని పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ సోమవారం పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ముదాం శ్రీనివాస్, జేవీ రాజు, కృష్ణవేణి, బొడ్డుపల్లి రవీందర్, చల్లా రవీందర్‌రెడ్డి, నారాయణదాసు మారుతి, చెలకలపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

'కేసు నమోదు చేయాలి'



ఆందోళన చేస్తున్న సీఐటీయూ ప్రతినిధులు

రామగుండం: రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ గ్రామంలో దళిత ప్రధానోపాధ్యాయుడు రాములుపై కొంతమంది మతోన్మాదులు దాడి చేసి అవమానించడాన్ని సీఐటీయూ ఖండించింది. సోమవారం రామగుండం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆందోళన చేపట్టారు. హెచ్‌ఎంపై దాడికి పాల్పడిన వారిని గుర్తించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ ప్రతినిధులు ఎం.రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, తుంగపిండి మల్లేశ్, ఎల్లయ్య, మార్త పోశం, వెంకటేశ్, సతీశ్, దాసరి కృష్ణ, బానోతు శారద, నర్సయ్య, కౌసల్య తదితరులున్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న నాయకులు

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంలో సోమవారం ఎస్‌ఎఫ్‌ఐ 55వ ఆవిర్భావ వేడుకలను జరుపుకున్నారు. భగత్‌సింగ్ చిత్రపటానికి జిల్లా కార్యదర్శి ప్రశాంత్ సందీప్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పతాకాన్ని ఎగురవేశారు. నాయకులు ఆదిత్య, రాజు, వినయ్, గణేశ్, నవీన్, కార్తీక్, అరవింద్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ హెచ్‌ఎం రాములుపై దాడి చేసిన వారిపై అట్రాసిటి కేసు నమోదు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు డిమాండ్ చేశారు. జెండా చౌరస్తా వద్ద దిష్టిబొమ్మ దహనం చేశారు. రవీందర్, శ్రావణ్, వెంకటస్వామి, రాజు, నవీన్, రాంచందర్, సతీశ్ తదితరులున్నారు.

అబాకస్‌లో సత్తాచాటిన ఐపీఎస్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న సంజీవ్‌కుమార్

సుల్తానాబాద్: కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన అబాకాస్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభచాటి మొదటి బహుమతులు కై వసం చేసుకున్నారని కరస్పాండెంట్ మాటేటి సంజీవ్‌కుమార్ తెలిపారు. బహుమతి పొందిన విద్యార్థులకు సోమవారం ప్రశంసాపత్రాలు అందజేశారు. పాఠశాల నుంచి సుమారు 18 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా ఎం.రితన్య సీనియర్ కేటగిరి విభాగంలో మొదటి బహుమతి, ఎం.సచిత్ జూనియర్ కేటగిరీలో మొదటి బహుమతి, కె.మాన్వీక్ జూనియర్ విజువలైజేషన్ విభాగంలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. జి.సంజన, టి.స్మితిక, కృతిక, రితిక ప్రోత్సాహక బహుమతులు సాధించారు. జిల్లా స్థాయిలో ప్రతిభచూపి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందించారు.

బాధితులకు భరోసా కల్పించాలి

- రామగుండం సీపీ శ్రీనివాస్



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

మంథని/యైటింక్లయిన్‌కాలనీ: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్య పరిష్కారం అవుతుందనే భరోసా కల్పించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. సోమవారం మంథని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు పరిశీలించారు. నేరాల కట్టడికి అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు.

లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వహించాలి

పోలీసులు లా అండ్ ఆర్డర్‌ను సక్రమంగా నిర్వహించాలని సీపీ ఎం.శ్రీనివాస్ అన్నారు. సోమవారం గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావును అడిగి తెలుసుకున్నారు. నూతన సంవత్సరంలో నేరాల నియంత్రణకు ముందస్తు ప్రణాళిక గురించి వివరించారు. న్యూఇయర్ వేడుకలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. యువకులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. అంతకు ముందు ఠాణా ఆవరణలో మొక్క నాటారు. కార్యక్రమంలో డీసీపీ చేతన, గోదావరిఖని ఏసీపీ రమేశ్, రెండో సీఐ లింగమూర్తి, ఎస్సై హైమదుల్లా, మంథని సీఐ రాజు, ఎస్సై రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త వ్యాపకాలతో ముందుకెళ్లాలి

- ఎమ్మెల్యే విజయరమణారావు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు తదితరులు

సుల్తానాబాద్: పాత జ్ఞాపకాలను చెరిపివేస్తూ కొత్త వ్యాపకాలతో ముందుకు వెళ్లేలా అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే చింతకుంటవిజయరమణారావు అన్నారు. పూసాల రామకృష్ణ రూపొందించిన క్యాలెండర్‌ను సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రీనగర్ అభయాంజనేయస్వామి ఆలయం వద్ద సోమవారం ఆవిష్కరించారు. అనంతరం అయ్యప్పస్వామి దీక్షాపరులతో సమావేశం నిర్వహించారు. సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ సర్పంచ్ సాయిరి పద్మ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, మండల అధ్యక్షుడు చిలుక సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో జిల్లావాసులకు పతకాలు



సిల్వర్ మెడల్ అందుకుంటున్న అక్షయ

ధర్మారం/యైటింక్లయిన్‌కాలనీ/జ్యోతినగర్: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో నిర్వహించిన జాతీయ స్థాయి యోగా చాంపియన్‌షిప్ పోటీల్లో శ్రీకృష్ణ అష్టాంగ యోగా సాధకుడు, ధర్మారం మండలం మేడారం గ్రామానికి చెందిన చెన్నెల్లి మల్లేశం సిల్వర్ మెడల్ సాధించాడు. రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ అల్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న అక్షయ సిల్వర్ మెడల్ సాధించింది. రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ నర్రాశాలపల్లెకు చెందిన పాడిశెట్టి రజినీకాంత్ ప్రథమ స్థానంలో నిలిచాడు.

టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ



ప్రతిభచాటిన విద్యార్థులు

జూలపల్లి/రామగిరి: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం సోషల్ స్టడీస్ ఫోరం పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన సాంఘిక శాస్త్ర ప్రతిభ పోటీల్లో బాలికలు సత్తాచాటారు. బాలికల ఉన్నత పాఠశాల నుంచి ప్రథమ స్థానంలో ఎండీ సోహెల్, జి.అనూష ద్వితీయ, పి.సాయిప్రసాద్ తృతీయ, కేజీబీవీ, మోడల్‌స్కూల్ నుంచి పి.మధుప్రియ ప్రథమ, పి.అశ్విత ద్వితీయ, సాయినందిని(ఆదర్శ విద్యాలయం) తృతీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఎంఈవో సరస్వతి, స్కూల్ కాంప్లెక్సు హెచ్‌ఎం లచ్చయ్య, శ్రీనివాసరెడ్డి అభినందించారు.

రామగిరి మండలంలో..

మండల స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్‌లో పలు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. నాగెపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన టెస్ట్‌లో కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి జే.తేజస్విని ప్రథమ, ద్వితీయ స్థానంలో చందనాపూర్ పాఠశాలకు చెందిన డి.శ్రీజ, తృతీయ స్థానంలో కల్వచర్ల పాఠశాలకు చెందిన వి.రిషీత, కస్తూరిబా పాఠశాలలో పీ.సింధూజ, శ్రీజ, సింధు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు ఎంఈవో కొంరయ్య తెలిపారు. నాగెపల్లి పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం మాధవి, జె.సత్యనారాయణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కులవివక్ష పాటిస్తే కఠిన చర్యలు



బుర్హాన్‌మియాపేటలో పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొన్న అధికారులు, తదితరులు

ఎలిగేడు/జూలపల్లి/కాల్వశ్రీరాంపూర్/ముత్తారం/కమాన్‌పూర్: గ్రామాల్లో కుల వివక్ష పాటిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని అధికారులు పేర్కొన్నారు. జిల్లాలోని పలు గ్రామాల్లో సోమవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎలిగేడు మండలం బుర్హాన్‌మియాపేటలో డెప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్, ప్రత్యేకాధికారి ఆయుబ్, జూలపల్లి మండంలోని పెద్దాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అనిల్‌రెడ్డి, ఆర్‌ఐ సందీప్ రెడ్డి, కాల్వశ్రీరాంపూర్ మండలం మొట్లపల్లిలో డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఆర్‌ఐలు రాజేందర్, అజీమ్, ముత్తారం మండలం ఓడెడ్‌లో నిర్వహించిన సివిల్‌రైట్స్ డే లో ఎంపీడీవో సురేశ్, కమాన్‌పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీవో భాస్కర్, ఏఎస్సై ఖలీల్ ఖాన్, ఆర్‌ఐ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

3న పాత వాహనాలకు వేలం

గోదావరిఖని: పోలీస్ వాహనాల పాత స్పేర్ పార్ట్స్, టైర్స్, బ్యాటరీలు, ఉపయోగించిన ఇంజిన్ ఆయిల్‌కు వచ్చేనెల 3న వేలం వేయనున్నట్లు అడ్మిన్ డీసీపీ రాజు ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ హెడ్‌క్వార్టర్‌లో బహిరంగ వేలం ఉంటుందని, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు ఎంటీవో ఆర్‌ఐ సంపత్‌ను 87126 56616 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి

ఓదెల: ఓదెల మండలంలో డిసెంబర్ 31 వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని పొత్కపల్లి ఎస్సై రమేశ్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి 7గంటల నుంచి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని పట్టుబడిన వారిపై కేసులు పెడతామన్నారు.

'రాజీ పడే ప్రసక్తే లేదు'

జ్యోతినగర్: కాంతి భద్రతల పర్యవేక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదని ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్‌కిరణ్ ప్రకటనలో అన్నారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపినా, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. స్టేషన్ పరిధిలో డీజేలు వినియోగించరాదన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, ఈవ్ టీజింగ్‌కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని, తల్లిదండ్రులు ఈవిషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.

ఆటంకం కలిగించొద్దు

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంలో మార్వాడీలు జైన మందిర ఆకారంలో నిర్మిస్తున్న ఆలయ నిర్మాణ పనులకు ఆటంకం కలిగించకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. నాయకులు నాగులమల్యాల సత్యం, దిలీప్, మణిదీప్, సాయి, వంశీ, సిద్దు, మహేశ్, సునీల్ తదితరులున్నారు.

కూలి పెంచాలని నిరసన

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని కూరగాయల మార్కెట్ హమాలీల కూలి రేట్లు పెంచాలని హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎంఏ గౌస్ ఆధ్వర్యంలో హమాలీలు నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ, 2017లో చేసిన ఒప్పందం ప్రకారం కూలి రేట్లు 2019 వరకు చెల్లించేందుకు హోల్‌సేల్ వ్యాపారులు ఒప్పందం చేసుకున్నారని, మళ్లీ రేట్లు పెంచేందుకు ఒప్పందం జరగాల్సి ఉండగా కరోనా పేరుతో వాయిదా వేశారని పేర్కొన్నారు. కూలి రేట్లు పెంచకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కండె లక్ష్మయ్య, గద్దం రాంచందర్, గాలిపెల్లి సతీశ్, రవీందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• ఉచిత వైద్య శిబిరం

కమాన్‌పూర్: మండలంలోని పేంచికల్‌పేట గ్రామంలో సింగరేణి సంస్థ ఆర్జీ–2 ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఎస్‌వోటూ జీఎం రాముడు తదితరులు పాల్గొన్నారు.

• అందుబాటులో జింక్

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జింక్ బస్తాలు ఉన్నాయని సీఈవో పి.సురేశ్ తెలిపారు. ఐపీఎల్ కంపెనీ బస్తా 4 కేజీలు ధర రూ.380 ఉంటుందని, ఎకరాకు వస్తుందని పేర్కొన్నారు.

• నాణ్యమైన రేషన్ బియ్యం సరఫరా చేయాలి

కోల్‌సిటీ: రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రత కార్డుదారులకు సరఫరా చేస్తున్న బియ్యంల్లో నాణ్యత లేదని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య, నగర అధ్యక్ష, కార్యదర్శులు సాదుల శివ, ఆసాల నవీన్ ఆరోపించారు. నాణ్యమైన బియ్యం సరఫరా చేయకుంటే జిల్లా సివిల్ సప్లై కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. బియ్యం నాణ్యతపై జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని కోరారు.

• ఆన్‌లైన్ మోసాలు, డ్రగ్స్‌పై అవగాహన

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాలతో కార్పొరేషన్ 39వ డివిజన్ శాంతినగర్‌లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో సోమవారం షీ టీమ్స్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. షీ టీమ్ ఇన్‌చార్జి ఏఎస్సై మల్లన్న మాట్లాడుతూ, ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 63039 23700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలుపాలని కోరారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే 1930 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలు బెదిరింపులకు గురైతే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు.

• వాహనాల తనిఖీ

ఓదెల: ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుంపుల గ్రామంలో ఎస్సై రమేశ్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు.

• ధ్యానంతో శారీరక, మానసిక రుగ్మతలు దూరం

రామగుండం: రోజూ ధ్యానం చేయడంతో శారీరక రుగ్మతలు దూరమవుతాయని శిక్షకుడు నిమ్మరాజుల సాగర్ అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీసీతారామాంజనేయ పిరమిడ్ ధ్యాన మందిరంలో అమావాస్య సందర్భంగా పలువురికి ధ్యాన సాధన ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

• బీఆర్‌ఎస్ జెండా ఎగరేస్తాం

గోదావరిఖని: రాబోయే రోజుల్లో రామగుండం గడ్డ మీద ఎన్‌ఆర్‌ఐ లీడర్ వ్యాల హరీశ్‌రెడ్డి నేతృత్వంలో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తామని నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక గంగానగర్ స్వాగత్‌ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అధికార ప్రతినిధి జాహిద్‌పాషా, తోడేటి శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

• గీతకార్మికుడికి గాయాలు

ముత్తారం: మండలంలోని లక్కారంలో సోమవారం గీతకార్మికుడు పంజాల సాయిలుగౌడ్ ఈత చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. తీవ్రగాయాలు కావడంతో పెద్దపల్లి ఆస్పత్రికి తరలించామని స్థానికులు తెలిపారు.

• మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళి

రామగిరి: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జీఎం కార్యాలయం ఆవరణలో బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీను ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్జీ–3 ఏరియా ఓసీపీ–2 గనిలో అధికారులు, కార్మికులు మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

కేంద్ర మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. మంథని డివిజన్ కార్యదర్శి అశోక్, మేరీ, శారద, రాములు, లక్ష్మి, లింగయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి



విద్యార్థులను అభినందిస్తున్న కేఆర్‌పీ రెడ్డి, తదితరులు

కాల్వశ్రీరాంపూర్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక అంశాల్లో రాణించాలని 'సాక్షి' డైరెక్టర్ కేఆర్‌పీ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభచూపిన కాల్వశ్రీరాంపూర్ వేదవ్యాస హైస్కూల్ విద్యార్థులు రామ్, అశ్‌తోష్, సాయిశ్రీ, రితిక, సుమేధ, వినూత్న, మయూక్, శాన్విక, శ్రేయాన్స్, యశ్వంత్ రెడ్డి, అభిరామ్‌ను కేఆర్‌పీ రెడ్డి, సోదరుడు వెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం అభినందించారు. అంతకు ముందు పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దివంగత కాల్వ రాంచంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్లానిటోరియం ప్రదర్శనపై ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఇలాంటి ప్రదర్శనలతో విద్యార్థుల్లో అవగాహన పరిశోధన, జిజ్ఞాస పెరుగుతుందని పేర్కొన్నారు. ఖగోళం, పాలపుంత తదితర విషయాలపై విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సీఈవో కోలేటి శ్రీనివాస్, కరస్పాండెంట్ ఉమామహేశ్వర్, హెచ్‌ఎం సదయ్య, ఉపాధ్యాయులు దివాకర్, జోత్స్న, కావ్య, శ్రావణి, శ్రీలేఖ, అర్చన, శ్రీకాంత్, దేవమణి, లావణ్య, శ్వేత, సిబ్బంది రాజేశ్వరి, అశోక్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలి



సమావేశంలో అధికారులు, నాయకులు

గోదావరిఖని: సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్‌ను కోరారు. సోమవారం నిర్వహించిన స్ట్రక్చర్ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. ఆసుపత్రిలో ఆల్ట్రాసౌండ్‌స్కానింగ్, 2డీ ఎకో అందుబాటులోకి తేవాలన్నారు. స్పెషలిస్ట్ డాక్టర్ లను నియమించాలని కోరారు. సంజీవని అంబులెన్స్ సేవలు అందుబాటులోకి తీసుకరావాలన్నారు. జీడీకే–1వ గనిలో లైన్‌మెన్‌ల సంఖ్య పెంచాలని, మ్యాన్ రైడింగ్ సిస్టం ఆధునీకరించాలన్నారు. జీడీకే–2,2ఏ గనిలో నూతన ఎస్‌డీఎల్ యంత్రాలు కొనుగోలు చేయాలని, జీడీకే–11గనిలో ఎస్‌డీఎల్ ఆపరేటర్లకు పదోన్నతి కల్పించాలన్నారు. సెక్టార్–2లో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను వినియోగంలోకి తీసుకరావాలని కోరారు. సమావేశంలో నాయకులు ఆరెల్లి పోశం, సిద్దమల్ల రాజు, మహేశ్, మల్లికార్జున్, వెంకటరెడ్డి, అధికారులు గోపాల్‌సింగ్, డీవీరావు, ఆంజనేయులు, శివనారాయణ, చంద్రశేఖర్, డాక్టర్ కిరణ్‌రాజ్‌కుమార్, కిరణ్‌బాబు, రవీందర్‌రెడ్డి, చిలుక శ్రీనివాస్, రమేశ్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కష్టమైనా ఇష్టంతో పనిచేయాలి



ట్రైనీ అభ్యర్థులతో జీఎం వెంకటయ్య, అధికారులు

గోదావరిఖని: కష్టమైనా ఇష్టంతో పనిచేసి సంస్థను ఉన్నత స్థానంలో నిలబెట్టాలని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య కోరారు. సోమవారం కొత్తగా ఉద్యోగాల్లో చేరిన ఎక్స్‌టర్నల్ మేనేజ్‌మెంట్ మైనింగ్ ట్రెయినీ, హైడ్రో జియాలజీ విభాగాలకు చెందిన అభ్యర్థులకు ఇండక్షన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. శిక్షణలో 29 మంది ట్రైనీ మైనింగ్, ఇద్దరు హైడ్రో జియాలజీ ట్రైనీలు పాల్గొన్నారు. వీరికి రెండు వారాల పాటు వివిధ అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ఈసందర్భంగా జీఎం మాట్లాడుతూ, నిబద్ధత, క్రమశిక్షణతో భావితరాలకు సింగరేణిని తలమానికం చేసే బాధ్యత యువ అధికారులపై ఉందన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే సంస్థ మనుగడ సాధ్యమన్నారు. సంస్థ ఎదుర్కొంటున్న బొగ్గు నాణ్యత, భూసమస్యలు, ఫారెస్ట్ అనుమతులు, సాంఘిక స్థితిగతుల గురించి వివరించారు. నిమ్ డీజీఎం హుస్సేని, సిమ్‌టార్స్ డీజీఎం విజయ్‌కుమార్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, సెక్యూరిటీ అధికారి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



సుల్తానాబాద్: సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీరాంపూర్ క్రాస్‌రోడ్డు నుంచి శాంతినగర్ వరకు పెద్ద వాహనాలు వెళ్లే క్రమంలో దుమ్ముతో స్థానికులు, ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దుకాణాల్లోకి దుమ్ము వచ్చి చేరుతుందని, శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని, దుమ్ముతో వేగలేకపోతున్నామని వ్యాపారులు, కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజూ రోడ్డుపై నీటి క్యూరింగ్‌తో పాటు శుభ్రం చేయాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
- వెంకటేశ్, మున్సిపల్ కమిషనర్, సుల్తానాబాద్, సెల్ : 63095 32229

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ఎల్లమ్మ ఆలయంలో చోరీ

రామగిరి: మండలంలోని లద్నాపూర్ ఎల్లమ్మ ఆలయానికి ఆదివారం సాయంత్రం తాళం వేసి వెళ్లారు. సోమవారం ఉదయం వచ్చే సరికి ఆలయం గేట్ తాళం పగిలి ఉంది. హుండీల్లోని అమ్మవారి వెండి కళ్లు, పుస్తె మెట్టెలు కనిపించక పోవడంతో గౌడసంఘం నాయకులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.